# నవభూమి హైదరాబాద్

19 అక్టోబర్,2024 శనివారం | పేజీలు:9

www.epaper.navabhoomi.in




## బల్దియా కమిషనర్‌గా ఇలంబర్తి బాధ్యతలు

**హైదరాబాద్-నవభూమి:** జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి గురువారం ఉదయం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్లు హేమంత్ కేశవ్ పాటిల్, అనురాగ్ జయంతి, అపూర్వ్ చౌహాన్, అడిషనల్ కమిషనర్లు నళినీ పద్మావతి, యాదగిరి రావు, వేణుగోపాల్ రెడ్డి, సత్యనారాయణ, పంకజ, సీసీపీ శ్రీనివాస్, సీపీఆర్వో మహమ్మద్ ముర్తుజా అలీ, చీఫ్ ఎంటమాలజిస్ట్ డాక్టర్ రాంబాబు, రవికిరణ్, వెంకన్న, ఓఎస్డీ వేణుగోపాల్, ఆయా విభాగాల సీనియర్ అధికారులు కమిషనర్ ఇలంబర్తిని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రూప్ పరీక్షలకు సిద్ధంగా ఉండాలి

### టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి

**హైదరాబాద్-నవభూమి:** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ గ్రూప్ పరీక్షలకు కేంద్రాలను సిద్ధంచేయాలని టీజీపీఎస్సీ చైర్మన్ మహేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు.

గ్రూప్ పరీక్షలను టీజీపీఎస్సీ ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. స్ట్రాంగ్‌రూమ్‌లను సిద్ధం చేసి రూట్ మ్యాప్‌ల ప్రకారం సిబ్బందిని నియమించాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం కలెక్టర్ హనుమంతు కే.జెండగే మాట్లాడుతూ, జిల్లాలో 15 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామని, 6,216 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారని వివరించారు.



వీడియోకాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ గంగాధర్, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టర్ జగన్నాధరావు, పరీక్షల సూపరింటెండెంట్ పార్థసింహారెడ్డి పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో హెూంగార్డు ఆత్మహత్య

**ఉప్పల్-నవభూమి ప్రతినిధి:** ఆర్థిక ఇబ్బందులతో హెూంగార్డు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉప్పల్ పోలీసుల కథనం ప్రకారం.. ప్రకాశం జిల్లా గిద్దలూరు ప్రాంతానికి చెందిన వెంకట్రామయ్య (39) రామంతాపూర్ వెంకట్‌రెడ్డి నగర్‌లో ఉంటున్నాడు. పంజాగుట్ట ఏసీపీ కార్యాలయం లో రెండేండ్లుగా హెూంగార్డుగా పనిచేస్తున్నాడు. తన నివాసంలో గురువారం సాయంత్రం చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. డయల్ 100 ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఆర్థిక ఇబ్బందుల వల్లే అతడు ఆత్మహత్యకు పాల్పడినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

**వెంకట్రామయ్యది ప్రభుత్వ హత్యే.!**

గత సంవత్సరం సెప్టెంబర్‌లో రవీందర్ అనే హెూంగార్డు ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు యత్నించి.. ఉస్మానియా దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. రవీందర్ చికిత్స పొందుతున్న సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దవాఖానకు వెళ్లి హెూంగార్డును పరామర్శించడమే కాకుండా.. తాము అధికారంలోకి వచ్చిన 100



రోజుల్లోనే హెూంగార్డుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. సంవత్సరం కావస్తున్నా తమ సమస్యలను సర్కార్ పట్టించుకున్న పాపాన పోలేదని హెూంగార్డులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో సైతం హెూమ్‌గార్డుల సమస్యలను పరిష్కరిస్తామని పేర్కొని విఫలమైనదని, వెంకట్రామయ్యది ప్రభుత్వ హత్యేనని హెూంగార్డులు ఆరోపించారు.

## మియాపూర్‌లో చిరుత కలకలం

- మెట్రో డిపో సమీపంలోని నరేన్ గార్డెన్ వద్ద సంచారం
- భయాందోళనకు గురైన స్థానికులు

**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి అక్టోబర్ 18:** మియాపూర్ ప్రాంతంలో చిరుత పులి సంచారం కలకలం రేపింది. కాంక్రీట్ జంగిల్ లాంటి ప్రాంతంలో చిరుత కనిపించడం అందరూ ఆశ్చర్యానికి లోనయ్యారు.

స్థానికుల సమాచారంతో రంగంలోకి దిగిన మియాపూర్ పోలీసులు చిరుత కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పూర్తి వివరాలు ఇలా ఉన్నాయి. మియాపూర్ మెట్రో డిపో వెనుక భాగంలో నరేన్ గార్డెన్స్ సమీపంలో చిరుత పులి కనిపించిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు.

శుక్రవారం సాయంత్రం ఆరున్నర నుండి ఏడు గంటల మధ్యలో చిరుత పులి నడుచుకుంటూ వెళ్లిందని ఒడిశాకు చెందిన భవన నిర్మాణ కార్మికుడు చెప్పాడు. నరేన్ గార్డెన్స్ ఫంక్షన్ హాళ్లను అనుకుని ఉన్న స్థలంలో ప్రైమార్క్ కన్ స్ట్రక్షన్ కంపెనీ బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టింది. కాగా సెల్లార్ కోసం తవ్వి పోసిన మట్టిపై నడుచుకుంటూ వెళ్లడం చూశామని తెలిపారు. రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, మియాపూర్ సర్వేనెంబర్ 28లోని ప్రభుత్వ భూమిలో గల నడిగడ్డ తాండ వైపు చిరుత పులి వెళ్లిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. సమాచారం అందుకున్న మియాపూర్ పోలీసులు ఇక్కడికి చేరుకుని చిరుత కోసం గాలిస్తున్నారు.



2

## జోరుగా పల్లె పల్లెన బెల్ట్ షాపులు

## రెనోవా సెంచరీ హాస్పిటల్స్ ఉచిత ఆరోగ్య శిబిరం



**ఖైరతాబాద్ అక్టోబరు18 (నవభూమి ప్రతినిది):**షాలోమ్ హౌస్ ఆఫ్ ప్రేయర్‌తో కలిసిరెనోవా సెంచరీ హాస్పిటల్స్ఉచిత మెగా హెల్త్ క్యాంప్తేదీ: 20 అక్టోబర్ 2024సమయం: మధ్యాహ్నం 01:00 నుండి సాయంత్రం 04:00 వరకుస్థలం: రోడ్డు నెంబర్ 13, బృందావన్ కాలనీ, చిట్టమ్మ నగర్ కాలనీ, అల్వాల్, సికాబాద్,పరిశోధనలుసంప్రదింపులు, ఈ సీ సి జి 2%ఱ% ఎకో,. బి ఎం డి పి ఎ పి స్మెర్, మామోగ్రఫీ జి ఆర్ జి ఆర్ ఆర్ ఏస్ , బీ పీ ఎత్తు, బరువు, బీ ఎం న్ , ఈ ఎన్ టీ డెంటల్ గైనకాలజిస్ట్, కార్డియాలజిస్ట్ జనరల్ ఫిజిషియన్మరింత సమాచారం కోసం, దయచేసి కాల్ చేయండి:౦91 73866 10882, 98853 69318.

## మల్లికార్జున్ ఖర్గేని మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి



**హైదరాబాద్, అక్టోబర్ 18, నవభూమి ప్రతినిధి:**ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ని న్యూఢిల్లీ లోని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు.

## మూసీ నది ప్రక్షాళన సాకారం చేసే దిశగా తెలంగాణప్రభుత్వం కీలక చర్యలు



**ఖైరతాబాద్‌,అక్టోబరు 18( నవభూమి ప్రతినిధి):** నగరం యొక్క వారసత్వం మరియు ఆర్థిక వ్యవస్థకు దోహదం చేయగల పరిశుభ్రమైన మరియు అభివృద్ధి చెందుతున్న మూసీ నది దృష్టిని సాకారం చేసే దిశగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కీలక చర్య తీసుకుంది. 2024 అక్టోబర్ 21 నుండి 24 వరకు నది పునరుజ్జీవన ప్రయత్నాలపై అధ్యయనం చేయడానికి ఒక మంత్రి నేతృత్వంలోని ప్రతినిధుల బృందం దక్షిణ కొరియాలోని సియోల్ ను సందర్శించనుంది. హైదరాబాద్ ను ప్రపంచ నగరంగా మార్చాలనే లక్ష్యంతో మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని సనత్ నగర్ కాంగ్రెస్ ఇన్చార్జ్ డాక్టర్ కోటా నీలిమా ఒక ప్రకటనలో తెలిపారు. "మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ డెవలప్మెంట్ కేవలం దాని సుందరీకరణను మాత్రమే కాకుండా నది పునరుజ్జీవనాన్ని కూడా లక్ష్యంగా పెట్టుకుంది" అని ఆమె అన్నారు. ఈ ప్రాజెక్ట్ కారణంగా నిరాశ్రయులైన పేద కుటుంబాల పునరావాసం కోసం సుమారు 15,000 డబుల్ బెడ్ రూమ్ హౌసింగ్ యూనిట్లను కేటాయిస్తూ అక్టోబర్ 16న ఉత్తర్వులు జారీ చేసిన తెలంగాణ ప్రభుత్వ నిర్ణయాన్ని డాక్టర్ కోటా నీలిమ ఆహ్వానించారు. ఫ్యూచర్ సిటీ, రీజినల్ రింగ్ రోడ్, మెట్రో విస్తరణ, ప్రపంచ స్థాయి స్టేడియంలు, నైపుణ్య విశ్వవిద్యాలయం వంటి ప్రధాన ప్రాజెక్టులతో హైదరాబాద్ ప్రపంచ పటంలో స్థానం పొందబోతోందని డాక్టర్ కోటా నీలిమ అన్నారు.

# మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని డంపింగ్ యార్డు వద్ద ఉన్న పాత పోచంపల్లి రోడ్డు పునరుద్ధరణ చేయాలి

### ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి :**ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి ఈ రోజు రాకేశ్ మోహన్ దొబ్రియల్(ప్రధాన ముఖ్య అటవీ సంరక్షణ అధికారి)హెడ్ ఆఫ్ ఫారెస్ట్ ఫోర్స్ అతని ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పాత పోచంపల్లి రోడ్డు విషయంలో గతంలో మిమ్మల్ని కలిసి పలుసార్లు ప్రస్తావన చేయడం జరిగిందని తెలిపారు. దానిలో భాగంగా గతంలో అట్టి ఫారెస్ట్ స్థలంలో రోడ్డు వేయడానికి ఎక్కువ స్థలం అటవీశాఖ వారికి ఉందని తెలియజేసిన నేపథ్యంలో ప్రస్తుతం అధికారులు చేసిన సర్వే ప్రకారం కేవలం 200 మీటర్ల కంటే తక్కువ స్థలం ఫారెస్ట్ వారి అధీనంలో ఉందని వారికి తెలిపారు. కావున మీరు అట్టి రోడ్డు విషయంలో తగు నిర్ణయాలు తీసుకోవాలని సుధీర్ రెడ్డి కోరడం జరిగింది.

దానికి వారు మాట్లాడుతూ రోడ్డు విషయంలో 200 మీటర్ల ఫారెస్ట్ స్థలం గురించి తప్పకుండా పలువురు అధికారులచే చర్చించి తగు నిర్ణయాలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో మన్సూరాబాద్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,రవి ముదిరాజ్,అశోకప్ప తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా పల్లె పల్లెన బెల్ట్ షాపులు

- పట్టించుకోని మేడ్చల్ అబ్కారీ శాఖ సిబ్బంది
-మాముల్ల మత్తులో మేడ్చల్ అబ్కారీ శాఖ పోలీసులు











**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**ముఖ్యమంత్రి ఆదేశాలను పట్టించుకోని ఎక్సైజ్ అధికారులు జిల్లా స్థాయి నుండి మొదలుకొని ప్రతి గ్రామంలో బెల్ట్ షాపులు నిర్వహిస్తూ, మిషన్ భగీరథ నీళ్లు దొరకకపోయినా గ్రామ గ్రామానికి బెల్ట్ షాపుల్లో మాత్రం మద్యం లభిస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**– శామీర్‌పేట మండలంలో :-**

అద్రస్ పల్లి, ఉద్దేమరి, కేశవరం, జగన్ గూడ, బాబా గూడ, ఆలియాబాద్, శామీర్ పేట, పొన్నాల, బొమ్మరాసి పేట, లాల్ గడి మలక్ పేట, మజిద్ పూర్, తుర్కపల్లి, కొల్తూర్, అనంతరం, పోతారం, లక్ష్మాపూర్, నారాయణపూర్, దేవరయంజల్, పోతారం, ఉద్దేమర్రి, కేశ్వాపూర్, లింగాపూర్ తండా, ముడుచింతలపల్లి

**–మేడ్చల్ మండలంలో :-**

ఎల్లం పేట, గిర్మాపూర్, ఘనపూర్, రాజాబోల్లారం తండా, పూడూరు, మునీరాబాద్, ఎలికలగూడా, డబిల్ పూర్, కిష్టాపూర్, రావన్ కోల్, కోనైపల్లి, మైసిరెడ్డి పల్లి, రావన్ కోల్, అత్వెల్లి,

**– కీసర మండలంలో :-**

యాదగిరిపల్లి, బోగారం, గోదుమకుంట, కరీంగూడ, భోగారం, రాంపల్లి దయారా, అంకిరెడ్డి పల్లి, చీర్యాల్,

– ఘట్ కేసర్ మండలంలో :- ఎదులాబాద్, కొర్రముల, ఔషాపూర్, అంకుశాపూర్, మార్పల్లిగూడెం, ఎంకటాపురం, ఘన్ పూర్, పర్వతాపూర్, చౌదరిగూడ, నారపల్లి, అన్నోజిగూడ, ప్రతాప్ సింగారం, గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్ముతున్నారని దీనిపై ఎక్సైజ్ శాఖ అధికారులు నెలసరి మాముల్లకి అలవాటు పడి బెల్టు షాపులను చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే స్పందించి బెల్టు షాపు నిర్వహణదారులపై తగిన చర్యలు తీసుకొని దీనితో పాటు ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత పూర్తిగా నిర్వహించాలని ప్రజలు, మహిళలు, ప్రజాప్రతినిధులు కోరుచున్నారు.

# హైదరాబాదులో యోగ శిక్షణా తరగతులు




**సరూర్‌నగర్ అక్టోబరు18 (నవ భూమి ప్రతినిది):** సంపూర్ణ ఆరోగ్యానికి మన భారతీయ ఋషులు అందించినటువంటి 10 రోజుల యోగ శిక్షణ లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ హుడా కాంప్లెక్స్ సరూర్ నగర్ లో శ్రీ షిరిడి సాయి అష్టాంగ యోగ శిక్షణా తరగతులు 20వ తారీకు నుండి ప్రారంభమవుతున్నాయని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ప్రముఖ యోగ గురువు శ్రీ ఇస్మాయిల్ గురూజీ తెలియజేశారు ప్రతిరోజు ఉదయం 5 గంటలకు మరియు సాయంత్రం 6 గంటలకు నిర్వహించడం జరుగుతున్నది. రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న మానవాళికి యోగా ఒక గొప్ప వరం, కరోనా వచ్చిన తర్వాత అందరి శరీరాలు శారీరకంగా బలహీనమైపోయాయి దేనితో రకరకాల జబ్బులు వెంటాడుతున్నాయి ఎన్ని రకాల వైద్య విధానాలు ఉపయోగించిన కష్టంగానే మారింది ఆరోగ్యం అందుకని యోగ సాధన తో మన ఆరోగ్యాన్ని మనం కాపాడుకోవచ్చు శ్రీ గురు నిలయం ఆధ్వర్యంలో ఈ యోగశిక్షణ తరగతులు నిర్వహించడం జరుగుతున్నది. మీ యోగ శిక్షణలో వ్యాయామాలు ప్రాణాయామాలు, ఆసనాలు, సూర్య నమస్కారాలు, ధ్యానం నేర్పించబడును,సంపూర్ణ ఆరోగ్యానికి 15 రకాల పచ్చ కూరగాయలతో అమృతహారం అందిస్తూ నేచర్ క్యూర్ విధానంలో యోగవిద్య నేర్పించడం జరుగుతున్నది. ఆశ్రమాలలో యోగ విద్యను నేర్చుకొని గత 20 సంవత్సరాలుగా కొన్ని వేల మందికి విద్యను బోధిస్తున్న స్వధర్మయోగి, యోగ రత్న, యోగ సేవ రత్న, అవార్డు గ్రహీత శ్రీ యోగేశ్వర్ చే శిక్షణ అందించబడును. మరిన్ని వివరాల కోసం 9603256572 ద్వారా నమోదు చేసుకోగలరు.

# టోటల్ ఎనర్జీస్ మార్కెటింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ టీఈఎంపిఎల్‌తో భాగస్వామ్యం చేసుకున్న రాపిడో




**ఖైరతాబాద్ ,అక్టోబరు18( నవభూమి ప్రతినిధి):** భారతదేశంలోని ప్రముఖ బైక్, ఆటో మరియు క్యాబ్ అగ్రిగేటర్ ప్లాట్‌ఫారమ్ అయిన రాపిడో , తమ ఆటో కెప్టెన్ల ఆదాయాలు మరియు ఆరోగ్యంను పెంచడానికి టోటల్ ఎనర్జీస్ మార్కెటింగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (%ఙజువీఖూా%)తో భాగస్వామ్యం చేసుకుంది. ఇది 12% వరకూ తక్షణ ఇంధన ఆదాతో ప్రారంభమవుతుంది మరియు హైదరాబాద్‌లో ఆటో ఎల్ పి జి ని స్వచ్ఛమైన ఇంధనంగా ఉపయోగించడాన్ని ప్రోత్సహిస్తుంది. ఈ భాగస్వామ్యం రైడ్-షేరింగ్ పరిశ్రమలో మరింత పర్యావరణ అనుకూలమైన మరియు డ్రైవర్-కేంద్రీకృత పర్యావరణ వ్యవస్థను సృష్టించే దిశగా కీలకమైన ముందడుగును సూచిస్తుంది. ఇంధన పొదుపుతో పాటు, రాపిడో మరియు %ఙజువీఖూా% సంయుక్తంగా ఆయిల్ టాప్-అప్‌లు మరియు బ్రేక్ చెకప్‌లు వంటి వాహన నిర్వహణ సౌకర్యాలు, వీల్ అలైన్‌మెంట్‌ల వంటి సాధారణ సర్వీసింగ్ మద్దతు, ప్రత్యేకమైన లాయల్టీ ప్రోగ్రామ్‌లు మరియు ఆటో కెప్టెన్ల రోజువారీ అనుభవం మెరుగుపరచడానికి రూపొందించబడిన ఇతర విలువ-ఆధారిత సేవలతో సహా అనేక రకాల ప్రయోజనాలను పరిచయం చేస్తాయి. రాపిడో సహ-వ్యవస్థాపకుడు పవన్ గుంటుపల్లి మాట్లాడుతూ "రాపిడో విజయానికి కేంద్రంగా మా ఆటో కెప్టెన్లు ఉన్నారు. %ఙజువీఖూా%తో ఈ భాగస్వామ్యం వారి జీవనోపాధిని మెరుగుపరచడంలో మా అంకితభావాన్ని నొక్కి చెబుతుంది. తక్షణ ఇంధన పొదుపు మరియు వాహన నిర్వహణ వంటి మద్దతుల ద్వారా , హైదరాబాద్‌లోని మా కెప్టెన్‌లు ఎక్కువ ఆదా చేయడమే కాకుండా దీర్ఘకాలంలో అభివృద్ధి చెందడానికి అవసరమైన వనరులను కూడా పొందేలా మేము నిర్ధారిస్తున్నాము. ఈ భాగస్వామ్యం ఆర్థిక మరియు పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిచ్చే డ్రైవర్-ఫస్ట్ ప్లాట్‌ఫారమ్‌ను నిర్మించాలనే మా లక్ష్యంని ప్రతిబింబిస్తుంది.." అని అన్నారు.ఎల్ పి జి డివిజన్ డిప్యూటీ సీఈఓ సుబ్రమణియం రామస్వామి మాట్లాడుతూ, "అభివృద్ధి మరియు ఆవిష్కరణలలో ముందంజలో ఉన్న హైదరాబాద్‌లో రాపిడోతో భాగస్వామి చేసుకోవడం మాకు చాలా ఆనందంగా ఉంది. ఆటో ఎల్ పి జి మరియు మెరుగైన వాహన నిర్వహణతో ఇంధన పొదుపుపై దృష్టి సారించడం ద్వారా, స్వచ్ఛమైన రవాణా పరిష్కారాలను ప్రోత్సహిస్తూ, ఇక్కడ ఆటో కెప్టెన్ల జీవనోపాధిని మెరుగుపరచాలని మేము లక్ష్యంగా పెట్టుకున్నాము. ఈ భాగస్వామ్యం, హైదరాబాద్‌లోని ఆటో కెప్టెన్‌లకు మెరుగైన అనుభవాన్ని అందించడంతోపాటు నగరం యొక్క రవాణా పర్యావరణ వ్యవస్థకు మరింత పర్యావరణ అనుకూల భవిష్యత్తును అందించగలదనే భరోసా అందించనుంది" అని అన్నారు. ఈ భాగస్వామ్యం, హైదరాబాద్‌లోని 70,000 మంది ఆటో కెప్టెన్‌లకు ప్రయోజనం చేకూర్చనుంది. రైడ్-షేరింగ్ పరిశ్రమపై రాపిడో యొక్క లోతైన అవగాహనతో శక్తి పరిష్కారాలలోటి ఈ ఎమ్ ఐ పి %శ్రీ%5 నైపుణ్యంను కలపడం ద్వారా, డ్రైవర్ సంక్షేమం, భద్రత మరియు ఈ రంగంలో పర్యావరణ అనుకూలత యొక్క ప్రమాణాలను పునర్నిర్వచించటానికి రెండు కంపెనీలూ సిద్ధంగా ఉన్నాయి.

# ఎన్‌ఎఫ్‌సి నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జై భవాని జ్యూవెలర్ షాప్‌ని ప్రారంభించిన ఘట్ కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని

**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :** మేడ్చల్ జిల్లా ఘట్ కేసర్ మున్సిపాలిటీ ఎన్ ఎఫ్ సి నగర్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జై భవాని జ్యూవెలార్ షాప్ ని ప్రారంభించిన ఘట్ కేసర్ మున్సిపల్ చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్,ఈ సంధర్భంగా చైర్మన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మాట్లాడుతూ... ముందుగా దుకాణ యజమానులకు శుభాకాంక్షలు తెలుపుతూ ఘట్ కేసర్ మున్సిపాలిటీ చుట్టూ ప్రక్కల గ్రామాల ప్రజలకు మంచి నాణ్యత మైన బంగారు ఆభరణాలు అందించాలని కోరారు. అదేవిధంగా రానున్న రోజుల్లో ఇలాంటి మరిన్ని బ్రంచి లు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ పలుగుల మాధవ రెడ్డి, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్ రెడ్డి, బండారు ఆంజనేయులు గౌడ్, మాజీ సర్పంచ్ స్టీఫెన్, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ రెడ్డి, మాజీ బ్యాంక్ డైరెక్టర్ బొక్క ప్రభాకర్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యులు ఎస్ కే. షౌకత్, మాజీ వార్డ్ సభ్యులు బొక్క జంగా రెడ్డి, మీసాల సుధాకర్, రహీం, నాయకులు బొక్క విష్ణు వర్ధన్ రెడ్డి, మంకం రవి, బొక్క జైపాల్ రెడ్డి, కొండల్ రెడ్డి, బొక్క కృష్ణ రెడ్డి, హరికిషన్ రెడ్డి, వేముల సాగర్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# రాష్ట్ర ఉద్యోగుల జాక్ అన్ని డిమాండ్లపై మెమోరాండం

**ఖైరతాబాద్ అక్టోబరు 18 (నవభూమి ప్రతినిధి):** రాష్ట్ర ఉద్యోగుల జాక్ అన్ని డిమాండ్లపై మెమోరాండం సమర్పించారు మరియు చీఫ్ మినిస్టర్ శ్రీ శేషాద్రి సర్ ప్రిన్సిపల్ సెక్రటరీతో మాట్లాడి సానుకూలంగా హామీ ఇచ్చారు మరియు త్వరలో గౌరవనీయులైన సిఎం గారు కూడా హాజరైన శ్రీ ముజీబ్ గారు సత్యనారాయణ గారు నరేష్ గారు వెంకట్ తో సమావేశం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు జగదీష్ అన్న, శ్రీను అన్న నాయకత్వం కృతజ్ఞతలు తెలిపారు

# డ్లు నిర్మాణానికి రూ.కోటి రూపాయలు స్పెషల్ ఫండ్





**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 18:(ను భూమి ప్రతినిధి )** ఇన్ చార్జ్ మంత్రి, శ్రీదర్ బాబు, కుత్బుల్లాపూర్ ఇంచార్జ్ హనుమంత్ రెడ్డి నాయకత్వంలో జిహెచ్ఎంసి 131 డివిజన్ కుత్బుల్లాపూర్ స్పెషల్ ఫండ్ ఒక కోటి రూపాయలు పనులను త్వరలో ప్రారంభమవుతున్నాయి.కొత్త రోడ్ల కార్యక్రమం పనులను పరిశీలిస్తున్న .... టిపిసిసి లీగల్ సెల్ కన్వీనర్ మొహమ్మద్ జాకీర్ , దావత్ వర్క్ ఇన్స్పెక్టర్ , సీనియర్ నాయకుడు ఎస్ బాలయ్య , సీనియర్ నాయకుడు రమేష్ యాదవ్ చెరుకుపల్లి కాలనీ అధ్యక్షులు మీసాల రాములు , కేకేసి కుత్బుల్లాపూర్ జనరల్ సెక్రెటరీ వండర్స్ నాగార్జున రావు , సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశైలం గౌడ్‌కు ఆహ్వానాలు





**కుత్బుల్లాపూర్, అక్టోబర్ 18:(ను భూమి ప్రతినిధి):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని పలు డివిజన్ల కాలనీవాసులు కూన శ్రీశైలం గౌడ్ ను, కూన శ్రీనివాస్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు కాలనీ వాసులు వివిధ శుభ కార్యాలకు ఆహ్వాన పత్రికలు అందించారు.నవభూమి/కుత్బుల్లాపూర్,.

# పూడూరు ఎస్టీ. మేరిస్ పాఠశాల గుర్తింపు రద్దు చేసి యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలి : ఎస్ఎఫ్ఐ డిమాండ్

- ■ఎస్టీ. మెరిస్ పాఠశాల హెూంవర్క్ పూర్తి చేయలేదని విద్యార్థులకు చిత్ర హింసలు
- ■ ఫీజులు కట్టలేదని విద్యార్థులను చొక్కాలు విప్పించి మోకాళ్లపై కూర్చొబెట్టిన ఎస్టీ మేరిస్ యాజమాన్యం
- ■ జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేసిన ఎస్ఎఫ్ఐ
- ■ పట్టించుకోని జిల్లా విద్యాధికారులు




**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మేడ్చల్ మండలం పూడూరు గ్రామంలో ఉన్న ఎస్టీ. మెరిస్ పాఠశాల హెూంవర్క్ పూర్తి చేయలేదని, ఫీజులు కట్టలేదని విద్యార్థులను చొక్కాలు వినిపించి మోకాళ్లపై కూర్చోబెట్టిన ఎస్టీ. మేరిస్ పాఠశాల గుర్తింపు రద్దు చేసి యజమాన్యం పై క్రిమినల్ కేసు పెట్టాలని – ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేశారు.
ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రధాన కార్యదర్శి రాథోడ్ సంతోష్ మాట్లాడుతూ.... ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు దసరా సెలవుల్లో హెూంవర్క్ పూర్తి చేయకపోవడంతో, ఫీజులు పూర్తిస్థాయిలో కట్టకపోవడంతో విద్యార్థులకు చొక్కాలు విపించి మోకాళ్లపై కూర్చోబెట్టిన కూర్చోబెట్టడం సిగ్గుచేటు అన్నారు. విద్యార్థులకు విద్య హక్కు చట్టం ప్రకారం చదువు నేర్పించాలి కానీ యజమాన్యం విద్యార్థుల ఆత్మగౌరవం దెబ్బ తినే విధంగా ఎస్టీ. మెరిస్ పాఠశాల యజమాన్యం వ్యవహరించడం సిగ్గుచేటు అన్నారు. ప్రవేట్,కార్పొరేట్ పాఠశాలపై జిల్లా విద్య అధికారుల పర్యవేక్షణ సరిగా లేకపోవడం వల్లనే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. విద్యార్థులపై ఎస్టీ. మెరిస్ పాఠశాల యజమాన్యం పైసాచికత్వం పొందుతుందన్నారు. వేలాదిమంది విద్యార్థుల ముందు ఎనిమిదో తరగతి విద్యార్థులకు చొక్కాలు విపించి కూర్చోబెట్టడం అంటే విద్యార్థుల ఆత్మ గౌరవం దెబ్బతీయటమే యజమాన్యం చేసిన పని అని హెచ్చరించారు. హెూంవర్క్ చేయకపోయినా, ఫీజులు కట్టకపోయినా విద్యార్థుల తల్లిదండ్రులతో యజమాన్యం చర్చించాలి కానీ విద్యార్థులపై వాళ్ల దౌర్జన్యం ప్రయోగించొద్దని సెంట్ మెరిస్ యజమాన్యానికి హెచ్చరించారు. విద్య హక్కు చట్టం ప్రకారం విద్యార్థులను యజమాన్యం ఎలాంటి హాని కలిగించకుండా చదువు నేర్పించాలి కానీ వాళ్ళ ఇష్టారాజ్యంగా విద్యార్థులను చొక్కాలు విపించి మోకాల పైన కూర్చోపెట్టి విద్యార్థుల పట్ల పైసాచికత్వం పొందాలని అన్నారు. ఎస్ టి. మెరీస్ పాఠశాల గుర్తింపు రద్దుచేసి యజమాన్యంపై క్రిమినల్ కేసు పెట్టాలని విద్యాధికారులకు కోరారు. ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలపై స్వయంగా కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని విద్యార్థుల ఆత్మగౌర దెబ్బ తీసే విధంగా వివరిస్తున్న పాఠశాలలపై కఠినంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కి కోరారు... డిఐఈఓ, మండల విద్యాధికారులు ప్రవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల యజమానులతో కుమ్మకవుతున్నారు కాబట్టే విద్యార్థుల పట్ల ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యం వ్యవహరిస్తున్న తీరుపై సరిగా స్పందించట్లేదని తెలియజేశారు. మేడ్చల్ జిల్లాలో ప్రవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల యజమాన్యాలు ఫీజుల పేరుట విద్యార్థులను వేధిస్తున్నాయని, ఫీజు కట్టకపోతే మోకాళ్ళ పైన కూర్చోబెట్టి, పాఠశాల బయట ఎండలో నిలబెట్టి విద్యార్థులను హింసిస్తున్న ఎల్లో పాఠశాలలో మన జిల్లాలో ఉన్న చర్యలు మాత్రం అధికారులు తీసుకోవట్లేదు... విద్యార్థుల ఫీజు కట్టకపోతే వందలాది మంది విద్యార్థుల దగ్గర విద్యార్థుల తల్లిదండ్రుల పరువులు తీసే విధంగా విద్యాసంస్థల యజమాన్యం మాట్లాడడం సిగ్గుచేటట్టు... ఎస్ టి. మెరిస్ పాఠశాల విద్యార్థుల పట్ల వ్యవహరిస్తున్న దానిపై చర్యలు తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున పోరాటాన్ని రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు శ్యామ్ రావు, ఎస్ఎఫ్ఐ నాయకులు మనీష్, రాహుల్, దినేష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు నిర్వహించిన చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, టిజిపిఎస్‌సి చైర్మన్ మహేందర్ రెడ్డి





**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా (నవభూమి బ్యూరో) :**తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిర్వహిస్తున్న గ్రూప్ 2,3 పరీక్షల పై సచివాలయం నుండి చీఫ్ సెక్రెటరీ శాంతి కుమారి, టి జి పి ఎస్ సి చైర్మన్ మహేందర్ రెడ్డి, సభ్యులు తన కార్యాలయం నుండి శుక్రవారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతోఈ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్సుకు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు కార్యాలయము నుండి జిల్లారెవెన్యూ అధికారి హరిప్రియ హాజరయ్యారు. నవంబరు 17, 18 తేదిలలో నిర్వహించనున్న గ్రూప్ 3 పరీక్షకు గాను జిల్లాలో 118 పరీక్షా కేంద్రాలలో 71,356 మంది అభ్యర్థులు హాజరుకానున్నారని డిఆర్ఓ తెలిపారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో 7 స్ట్రాంగ్ రూంలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# కాలుష్యం బారిన ప్రజలు పడకుండా చర్యలు తీసుకుంటాం: ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్







**కుత్బుల్లాపూర్ , అక్టోబర్ 18: (నవభూమి ప్రతినిధి)** గాజులరామరం డివిజన్ లోని హెచ్.యం.టి. మైదానం ఆనుకోని ఉన్న శ్రీరామ్ నగర్,సుభాష్ చంద్రబోస్ నగర్ లో పర్యటించిన శ్రీశైలం గౌడ్ తక్షణమే బస్తీవాసుల సమస్య పరిష్కరించాలని అధికారులనుకోరినశ్రీశైలంగౌడ్కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ లోని సుభాష్ చంద్రబోస్ నగర్ 'ఏ'శ్రీరామ్ నగర్ లో స్థానికంగా దుర్వాసనతో గాలి కాలుష్యం కారణంగా ఇబ్బంది పడుతున్నట్లు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలంగౌడ్ దృష్టికి నవ యుగ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు తీసుకెళ్లారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ను కలిసిన స్థానికులు వినతి పత్రం అందజేశారు. వెంటనే స్పందించిన శ్రీశైలం గౌడ్ శ్రీరాంనగర్కాలని,పోచమ్మగుడి ప్రాంతంలోని హెచ్.యం.టి.మైదానంలో పర్యటించారు. అధికారులతో మాట్లాడి కెమికల్ కంపెనీల నుండి వచ్చే వేస్టేజ్ ను కాలబెడుతున్నారని, దీని కారణంగా దట్టమైన పొగలు వెలువడి గాలిలో కలిసి వ్యాపించడం వలన గాలి కలుషితం అవుతుందన్నారు. ఈ గాలిని పీల్చడం వలన విపరీతమైన జలుబు, దగ్గుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారన్నారు. ఫ్యాక్టరీల నుండి తెచ్చే వ్యర్థలను తగలబెటుతున్న పోచమ్మగుడి ప్రక్కనుండి ఉన్న మార్గాన్ని మూసివేయాలని అధికారులను కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడిన శ్రీశైలం గౌడ్ .. త్వరలోనే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నవ యుగ వెల్ఫేర్ అసోసియేషన్ ఛైర్మెన్ జహంగీర్ హుసైన్ , ప్రెసిడెంట్ బల్ రామ్ , రాజు , సలీం లతో పాటు కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, పద్మ,మధు, అశోక్, నందు ,నరేష్ గౌడ్, నరసింహ గౌడ్, యాదమ్మ ,సావిత్రి, జమీర్ ,శ్రీనివాస్ గుప్తా రఘు రెడ్డి ,లక్ష్మి, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్లో జంట సర్కిళ్ల కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షులుగా కోసం రెపని గిరిబాబ్



**కుత్బుల్లాపూర్., అక్టోబర్ 18: (నవభూమి ప్రతినిధి)** కుత్బుల్లాపూర్ గాజుల రామారం. సర్కిల్. కాంట్రాక్ట్ అసోసియేషన్. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భముగా. రేపని గిరిబాబు ని శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన. అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం. రాష్ట్ర కార్మిక విభాగం అధ్యక్షులు.సాతాల గోపాల్ సంపంగి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## శానిటేషన్ సిబ్బందితో రావుల శేషగిరి



నవభూమి/ ప్రతినిధి :గాజులరామారం డివిజన్లోని ఉషోదయ కాలనీ పేస్ 2 శానిటేషన్ సిబ్బందితో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరితదితరులు,

## రైతులకు అందుబాటులో ధాన్యము కొనుగోలు కేంద్రాలు

### డిసిఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి





**శామీర్‌పేట, అక్టోబర్ 18 (నవభూమి ప్రతినిధి) :** రైతులకు అందుబాటులో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, రైతులు పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలలోనే విక్రయించాలని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ మధుకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్, ఉద్దెమర్రి, కేశవాపూర్ గ్రామాలలో రైతులతో కలిసి ధాన్యము కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుందని, దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అదికారి వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయ అదికారి రమేష్, సొసైటీ వైస్ చైర్మన్ ఐలయ్య యాదవ్, సిఈఓ నర్సింహులు, కార్యదర్శి శోభారాణి, డైరెక్టర్లు భూమి రెడ్డి నర్సింహులు, బిక్షపతి, బాబు సింగ్, ప్రతాప్ రెడ్డి, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ ఆంజనేయులు, మాజీఎంపీటీసీ పారుపల్లి నాగరాజు, మాజీ సర్పంచ్ వెంకటేష్, విష్ణు గౌడ్ , నర్సింలు, ఇంద్ర సేన రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే లక్ష్యం: ఎమెల్సీ శంభీపూర్ రాజ్





**కుత్బుల్లాపూర్ అక్టోబర్ 18:(, నవభూమి ప్రతినిధి)** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు  అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు, సంఘ సభ్యులు ఈరోజు శంభిపూర్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి తమ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామన్నారు.

## ప్రజల సమస్యల పై తక్షణమే స్పందించిన కార్పొరేటర్



**వినాయకనగర్,18 అక్టోబర్ నవభూమి:** మల్కాజిగిరి నియోజకవర్గం, వినాయక్ నగర్ డివిజన్ పరిధిలోని అంబేద్కర్ నగర్ లో గత కొన్ని రోజులు గా డ్రైనేజీ ఓవర్ ఫ్లో వల్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుతున్నారు కాలనీ వాసులు ఇచిన్న పిర్యాదు మేరకు వెంటనే స్పందించిన వినాయక నగర్ డివిజన్ కార్పొరేటర్ రాజ్యలక్ష్మి  వాటర్ వర్క్స్ ఏఈ కృష్ణ ప్రసాద్, తో కలసి కాలనీ లో పర్యటించి సమస్యను పరిష్కరించారు. వెంటనే స్పందించిన కార్పొరేటర్ రాజ్యలక్ష్మి కి కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు వేణు గోపాల్ రెడ్డి, వారి టీమ్, బీజేపీ అధ్యక్షులు ఓం ప్రకాష్, గోపాల్,  సాయి సురేష్, శ్రీకాంత్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మనవడు ఆరుష్ జన్మదిన వేడుకలు





**కూకట్ పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మనవడు చిరంజీవి జనంపల్లి యువ టైగర్  ఆరుష్ జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వెల్ఫేర్ కమిటీ పత్రికా సోదరులకు శాల్వలతో సన్మానం చేసి వారి సమక్షంలో కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పురంధర్ రెడ్డి మాట్లాడుతూ పత్రిక సోదరులు కమిటీ సభ్యుల, కాలనీవాసుల సమక్షంలో వేడుకలు నిర్వహించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. నదీ పై వంతెన ఎంత అవసరమో పత్రిక సోదరులు ప్రజలకు ప్రభుత్వానికి చాలా ముఖ్యమని, అలాంటి వారికి మా మనవడి పుట్టినరోజు సందర్భంగా సుమారు 15 మందికి సన్మానం చేయడం మా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. మా మనవడికి, ఆరోగ్య, విద్య, ఐశ్వర్యాలు మంచి గుణగణాలు కల్పించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు . ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి రామచందర్ రావు,  కమిటీ సభ్యులు శ్రీధర్, జి ప్రసాద్, కిషోర్,  వెంకటేశ్వరరావు, పి సూర్యనారాయణ, రవి, కిరణ్,  సూర్యనారాయణ, పురుషోత్తం, నారాయణరెడ్డి,  తదితరులు పాల్గొన్నారు.

## నల్ల పోచమ్మ దేవాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన

### హాజరైన కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్





**కూకట్ పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** బాలానగర్ డివిజన్ ఇంద్ర నగర్ లో డివిజన్ అధ్యక్షుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నల్ల పోచమ్మ  దేవాలయం పునర్నిర్మాణాన్ని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. అనంతరం అమ్మవారి దయతో ఆలయ నిర్మాణానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా పూర్తి కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ బ్లాక్ అధ్యక్షులు నాగిరెడ్డి, లక్ష్మయ్య, ప్రకాష్ ముదిరాజ్, శివ చౌదరి, రమణ, కనకయ్య, జ్యోతి స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదుకు మంచి స్పందన

## కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్





**మౌలాలి-నవ భూమి అక్టోబర్ 18:** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధిష్టానం ఆదేశాల మేరకు గత కొన్ని రోజులుగా మౌలాలి డివిజన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుంది. డివిజన్ లో సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందని కార్పొరేటర్ అన్నారు. క్రియాశీలక సభ్యులుగా అయినారు ఇంకా కొంతమంది వందకు చేరువలో ఉన్నారు అని శుక్రవారం మౌలాలి డివిజన్ లో మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ఆదేశాల మేరకు స్థానిక కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు సాయిబాబుకు ఆధ్వర్యంలో సంతోషిమాత కాలనీలోని 178 179 180 బూతుల అధ్యక్షులైన జగదీష్ యాదవ్ కిరణ్ యాదవ్ భరత భూషణ్ యాదవ్ తో సభ్యత్వ నమోదు కార్యక్రమం సంతోషిమాత కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ పార్కులో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి ఎంపీ రాజేంద్ర కాన్ఫరెన్స్ కాల్ లో మాట్లాడడం జరిగింది ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ మౌలాలి అభివృద్ధికి నా వంతు సహకారం ఉంటుందని మౌలాలి డివిజన్లోని దీన దయాల్ నగర్ వరద పరిష్కారానికి 1000 పైప్ లైన్ చేయడం జరిగిందని తెలియజేశారు మౌలాలి కార్పొరేటర్ సునీత శేఖర్ యాదవ్ కి ఎల్లప్పుడూ నా సహకారం ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేశారు అభివృద్ధి చేయడమే నా ధ్యేయంగా తెలియజేయడం జరిగింది ప్రజలు కూడా మీరు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేస్తున్న అభివృద్ధి పనులను దృష్టిలో ఉంచుకొని భారత దేశంలో అతిపెద్ద రాజకీయ పార్టీ అయిన భారతీయ జనతా పార్టీకి సభ్యత్వ నమోదు చేసుకొని మాకు సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు. అనంతరం స్థానిక కార్పొరేటర్ మాట్లాడుతూ హిందూ దేవాలయాలకు రక్షణ కరువైందని హిందువులకు హిందూ దేవాలయాలకు, అన్ని మతాలకు రక్షణ కల్పించడంలో భారతీయ జనతా పార్టీ ముందుంటుంది కాబట్టి కులాలకతీతంగా మతాలకతీతంగా బిజెపి సభ్యత్వ నమోదు చేయాలని పిలుపునిచ్చారు, డివిజన్ అధ్యక్షులు సాయిబాబు మాట్లాడుతూ డివిజన్లో 100కు పైగా సభ్యత్వ నమోదు చేసిన బూతు అధ్యక్షులను అభినందించారు, భాను ప్రకాష్ మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ పాలన అవినీతిక తావి లేకుండా పరిపాలిస్తున్న ఈ సమయంలో ప్రతి భారతీయ పౌరుడు బిజెపి సభ్యత్వం తీసుకోవాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఈనెల 24వ తారీఖు ఆఖరి డేట్ సభ్యత్వ నమోదుకి కావున ప్రతి ఒక్క బూత్ అధ్యక్షుడు ఇంటింటికి తిరిగి సభ్యత్వ నమోదును పూర్తి చేయాలని పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మహిపాల్ రెడ్డి, భాను ప్రకాష్, ఒగ్గు మురళి, జగదీష్ యాదవ్, భరత్ భూషణ్ యాదవ్, కిరణ్ యాదవ్ యాదగిరి, మరియు అసెంబ్లీ కన్వీనర్ డి ఎన్ వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులు లక్ష్మణ్ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగారావు, అసెంబ్లీ ఓ బి సి కన్వీనర్ కిరణ్, జిల్లా నాయకురాలు, వినోద యాదవ్, మరియు మౌలాలి డివిజన్లోని బిజెపి పార్టీ కార్యదర్శులు శివ గౌడ్ ,వెంకటేష్ నేత ఉపాధ్యక్షులు ఫణింద్ర, శ్రీనివాస్ యాదవ్, మల్లారెడ్డి , మహేష్,అఖిల్ భరద్వాజ్, నటరాజ్, ఎం జె కాలనీ బూత్ అధ్యక్షులు శ్రీ ప్రసాద్ చౌదరి, సాయిబాబా శాంతారామ్ సుజాత, మరియు డివిజన్ మహిళా అధ్యక్షురాలు రాధా బాయి,అరుణ, అలివేలు, సుజాత, మరియు కాలనీలో మహిళలు, సీనియర్ సిటిజన్స్, పరిసర ప్రాంత కాలనీ అధ్యక్షులు గోపాల్ గౌడ్, వి శ్రీనివాస్, చందర్ రెడ్డి, సత్యనారాయణ,
పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## సిని నటుడు రాజేంద్ర ప్రసాద్‌ను పరామర్శించిన బండి రమేష్



**కూకట్ పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** ఇటీవలి సిని నటుడు రాజేంద్ర ప్రసాద్ కూతురు గాయత్రి మరణించడంతో శుక్రవారం సాయంత్రం కూకట్పల్లిలోని హిందూ విలాస్ లో కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ ఆయనను కలిసి పరమర్శించారు. వారి కుటుంబానికి భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆయన కోరారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గాయత్రి మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు షేరి సతీష్ రెడ్డి, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, తూము వేణు ,ప్రవీణ్ , దినేష్ కుమార్, గంధం రాజు, అప్పారావు, నయీమ్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మర్లపల్లి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు





**కూకట్‌పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** ప్రముఖ బిల్డర్ మర్లపల్లి శ్రీనివాసులు జన్మదిన వేడుకలు శుక్రవారం మిత్రుల మధ్య ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పలువురు శ్రీనివాసులకు పూల బొకే అందజేసి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో నాగరాజు, నాగేశ్వరరావు, జూపల్లి జనార్ధన్ రావు, ప్రభాకర్ రావు, వెంకట్ రెడ్డి, విద్యాసాగర్, రాజు, దయానంద్, వెంకట రమణ రెడ్డి, ప్రసాద్, కృష్ణారెడ్డి, రవికుమార్, ప్రభాకర్ రెడ్డి, సాయి, జర్నలిస్టులు నాగరాజు, నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

### పిజెఆర్ నగర్‌లో డ్రైనేజీ సమస్యకు

# శాశ్వత పరిష్కారం చూపాలి

## బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్





**కూకట్‌పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** పీజేఆర్ నగర్ లో డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ అన్నారు. శుక్రవారం ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు కమలాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎల్లమ్మబండ, పీజేఆర్ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య నెలకొన్న ప్రాంతంలో స్థానిక బిజెపి నాయకులతో కలిసి బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు కుమార్ యాదవ్ పర్యటించి అక్కడి ప్రజలతో మాట్లాడి డ్రైనేజీ సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కుమార్ యాదవ్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజ్ సమస్య పిజెఆర్ నగర్ కాలనీవాసుల శాపంగా మారింది అన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు కేవలం తాత్కాలిక మరమ్మత్తులు చేసి చేతులు దులుపుకుంటున్నారన్నారు. నూటికి 98 శాతం అభివృద్ధి జరిగిందని గొప్పలు చెపుతున్న స్థానిక కార్పొరేటర్ కి పీజేఆర్ నగర్ కాలనీ డ్రైనేజ్ సమస్య కనపడతా లేదా అని అన్నారు. గత వారం రోజులుగా మురుగు పొంగి దుర్వసన వచ్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న కుతా పెటు దూరంలో ఉన్న ఎమ్మెల్యే సమస్యను పట్టించుకోకపోవడం దుర్మార్గం అన్నారు, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రజల ఆరోగ్యం కన్నా పర్సనల్ ఎజెండానే ముఖ్యమని ఎద్దెవా చేశారు..సమస్యను పరిష్కరించకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు నరేందర్ రెడ్డి,రామరాజు, తిరునగరి శ్రీనివాస్, నర్సింహా చారి, రమేష్,రఘు, శ్రీనివాస్ రెడ్డి,విష్ణు, అనిత, జ్యోతి సురేష్, సుధాకర్, ప్రకాష్, సాయి, గణేష్, అంజన్న తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ శాసన మండలి డిప్యూటి చైర్మన్ బండి ప్రకాష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన డిఎఫ్ సిఎస్ చైర్మన్ మొన్నే రాజ్

**కుత్బుల్లాపూర్-నవభూమి:** తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ జన్మదిన సందర్భంగా శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మేడ్చల్ జిల్లా DFCS చైర్మన్ మన్నె రాజన్న



# ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం

### శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ



**కూకట్‌పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** ముఖ్యమంత్రి సహాయ నిధి పేద ప్రజలకు గొప్ప వరం అని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపరాయుడు నగర్ కాలనీ కి చెందిన సమ్మ రావు కి వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.24,000 ల చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ సందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల పక్షపాతి అని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటుందన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు, అభాగ్యులకు అండగా, సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందన్నారు. ఈ సందర్భంగా వైద్య చికిత్స కి సహకారం అందించిన పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ కి ప్రత్యేక కృతజ్ఞతలు బాధితుల కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘునాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేందుకు కృషి

### జెఎన్‌టియు హెచ్ రిజిస్టార్ ప్రొఫెసర్ ఎన్ వెంకటేశ్వరరావు

### జేఎన్టిహెచ్ యూనివర్సిటీలో అల్ ఇండియా టైక్వాండో పురుషులు, మహిళ జట్టు ఎంపిక



**కూకట్‌పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి):** జేఎన్టీయూహెచ్ లోని క్రీడాకారులు జాతీయస్థాయిలో రాణించేందుకు కృషి చేస్తానని జేఎన్టీహెచ్ రిజిస్టార్ ప్రొఫెసర్ ఎన్ వెంకటేశ్వర రావు తెలిపారు. శుక్రవారం జెఎన్‌టియు యూనివర్సిటీలో టైక్వాం డో పురుషులు మహిళ జట్టు సెలక్షన్ ట్రయల్స్ ను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూ హెచ్ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎన్. వెంకటేశ్వరరావు పాల్గొని క్రీడాకారులు అభినందించడం జరిగింది. ఈ సందర్భంగా వెంకటే శ్వర మాట్లాడుతూ క్రీడాకారులకు కావలసిన సదుపాయాలు కల్పించి జాతీయస్థాయిలో రాణించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపికైన క్రీడాకారులు గురునానక్ దేవ్ యూనివర్సిటీ అమృత్ సర్ లో జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ ఛాంపియన్షిప్ లో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 6వ తారీకు నుండి 9వ తారీకు వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టైక్వాండో ఛాంపియన్షిప్ లో పురుషుల జట్టు పాల్గొంటారని అన్నారు. నవంబర్ 12వ తేదీ నుండి 15 వరకు జరిగే ఆల్ ఇండియా ఇంటర్ వర్సిటీ మహిళా ఛాంపియన్ షిప్ మహిళా జట్టు కూడా పాల్గొంటుందన్నారు. జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ సెక్రెటరీ స్పోర్ట్స్ కౌన్సిల్ ప్రొఫెసర్. ఎన్ఎస్ దిలీప్, ఫీజికల్ డైరెక్టర్ డా. నల్లగొండ అశోక్ ఆధ్వర్యంలోసెలక్షన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టైక్వాండో కోచ్ బాబూ లాల్ నాయక్ తోపాటు వివిధ కళాశాల నుండి ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొని, క్రీడాకారులను అభినందించారు.



# ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడేగా పాటించాలి

### ■ కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్

**కూకట్‌పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** ప్రతి శుక్రవారం డ్రై డే ఫ్రైడేగా పాటించాలని కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ అన్నారు. దోమల నివారణలో భాగంగా శుక్రవారం కూకట్ పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో వర్షాకాల నేపథ్యంలో కూకట్ పల్లి జోనల్ కమిషనర్ తో పాటు ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ ఎంటమలాజీ ఎఎల్ఓ టీమ్ ను తనిఖీ చేశారు. ఎంటమాలాజీ టీం విధులు నిర్వహిస్తున్న పనులపై ఇంటి యజమానులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం దోమ కాటు ద్వారా వచ్చే వ్యాధుల గురించి ఇంటి యజమానికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి



ఒక్కరు ఇంటి లోపల, ఇంటి బయట ఎక్కువ రోజులు నీరు నిల్వ లేకుండా చూసుకోవాలన్నారు. ప్రతి శుక్రవారం మన ఇంటి లోపల ఉన్నటువంటి నీటి నిల్వలను తనిఖీ చేసి మరలా నీటిని



నింపుకోవాలని తెలిపారు. ప్రజలందరూ కూడా ప్రతి కాలనీలోకి వచ్చే ప్రతి ఇంట్లో నీటి నిల్వలను తనిఖీ చేసే ఎంటమాలాజీ సిబ్బందికి సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి జోన్ జిహెచ్ఎంసి అధికారులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఒకే కుటుంబంలో ముగ్గురికి ఎంబిబిఎస్‌లో ప్రవేశం పొందడం అభినందనీయం

### ■ పీఏసీ చైర్మన్, శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ

**కూకట్‌పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** ఒకే కుటుంబంలో ముగ్గురికి ఎంబిబిఎస్ ప్రవేశం పొందటం అభినందనీయమని, పట్టుదలతో కష్టపడి చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేశారని పీఏసీ చైర్మన్, శేరి లింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ 2 ప్రెసిడెంట్ కృష్ణ రావు కుమారుడి పిల్లలు, మనవడు జయశ్రీ, గోపాల్ క్రిష్‌లు వైద్య విద్యను అభ్యసించడానికి ప్రవేశం పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ వారికి శాలవతో సత్కరించి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఒకే కుటుంబంలో ముగ్గురికి ఎంబిబిఎస్‌లో ప్రవేశం పొందడం అభినందనీయమన్నారు. కృష్ణరావు తోపాటు వారి మనవడు, మనవరాలను ప్రత్యేకంగా



అభినందించారు. వైద్య వృత్తి సమాజంలో గొప్ప వృత్తి అని, బాగా చదువుకొని మంచి పేరు ప్రఖ్యాతులు తీసుకురావాలన్నారు. పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని కోరారు. విద్యార్థులు, యువత తాము ఎంచుకున్న మార్గాలలో కష్టపడి ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. ఈ కార్యక్రమములో ఆల్విన్ కాలనీ ఫేస్ 2 ప్రెసిడెంట్ కృష్ణారావు, కట్ట శ్రీనివాస్ పాల్గొన్నారు.

# అక్రమ నిర్మాణాలను ఆదిలోనే నియంత్రించాలి

### ■ నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు

### ■ శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి




**శేరిలింగంపల్లి-నవభూమి ప్రతినిధి, అక్టోబర్ 18:** అక్రమ నిర్మాణాలను ఎట్టి పరిస్థితులలో ఉపేంక్షించకుండా కఠినంగా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి ఆదేశించారు. శేరిలింగంపల్లి జోనల్ స్థాయి పట్టణ ప్రణాళిక విభాగంపై శుక్రవారం జడ్సీ సమీక్ష సమావేశం నిర్వహించారు. క్షేత్రస్థాయిలో పర్యటించి అక్రమ నిర్మాణాలను ప్రాథమిక స్థాయిలోనే గుర్తించాలని ఆదేశించారు. వీటిపై చర్యల విషయంలో అధికారులు ఎటువంటి తప్పిదాలకు పాల్పడ్డా కఠిన చర్యలుంటాయని హెచ్చరించారు. సర్కిల్ స్థాయిలో ఎస్టీఎఫ్‌ల పనితీరు, కోర్టు కేసులు, ఆర్‌టీఐ, లోకాయుక్త, రోడ్ల విస్తరణ, టీఎస్ బీపాస్ లో అనుమతుల ప్రక్రియ, పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుంచి వచ్చే వినతులు, ప్రభుత్వ స్థలాలు, జీహెచ్ఎంసీ పార్కులు, ఫుట్ పాత్‌లు, నాలాల ఆక్రమణలపై జడ్సీ సమీక్షించారు. ఈ సందర్భంగా జోనల్ కమీషనర్ మాట్లాడుతూ టీఎస్ బీపాస్ ద్వారా అనుమతుల జారీని ప్రభుత్వం సులభతరం చేసినందున నిర్మాణదారులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. అనుమతులకు విరుద్ధంగా చేపట్టే అక్రమ నిర్మాణాలకు నోటీసులు ఇచ్చి తక్షణమే నిలిపివేయాలని స్పష్టం చేశారు. నిర్మాణాలకు సంబంధించిన కోర్టు కేసులలో కౌంటర్‌లను సకాలంలో ఫైల్ చేయాలని, ఏమాత్రం జాప్యం లేకుండా చూడాలని జడ్‌సీ ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలకు పరిష్కారంగా రహదారి విస్తరణను ప్రాధాన్యతగా చేపట్టాలని, ఇందుకోసం ఆస్థుల గుర్తింపు, స్థల సేకరణను వేగవంతం చేయాలని చెప్పారు. కోర్టు కేసులలో ఉన్న స్థలాలలో ఎట్టి పరిస్థితులలో నిర్మాణాలు జరగకుండా చూడాలని తెలిపారు. వాటిపై పర్యవేక్షణ, చర్యలు తీసుకునే విషయంలో నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జడ్సీ ఉపేందర్‌రెడ్డి హెచ్చరించారు. నిర్మాణాల పరంగా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా తనిఖీలు చేపట్టాలని, కార్యాలయాలలో కూర్చుని అనుమతులు మంజూరు చేసే విధానానికి స్వస్తి పలకాలని జడ్‌సీ స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో జోనల్ సిటీ ప్లానర్ శ్యామ్ కుమార్, డిప్యూటీ కమీషనర్లు, ఏసీపీలు, టీపీఎస్ లు, ఎస్టీఎఫ్ అధికారులు, న్యాక్ ఇంజినీర్లు, చైన్‌మెన్లు పాల్గొన్నారు.

# మహిళా వర్సిటీ ఇన్‌ఛార్జి వీసీ బాధ్యతల స్వీకరణ



**సుల్తాన్‌బజార్-నవభూమి:** కోఠిలోని వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం (సీఐఎంవీ) ఇన్‌ఛార్జి ఉపకులపతి(వీసీ)గా ధనావత్ సూర్య బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన ప్రొ.విజ్జులత బదిలీ అయ్యారు. పూర్వ ఇన్‌ఛార్జి వీసీ పొ.విజ్జులతను సన్మానించి వీడ్కోలు పలికారు.

# పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జీ.ఎన్ శ్రీనివాస్‌కు ఘన సన్మానం

■ శుభాకాంక్షలు తెలియజేసిన యూనివర్సిటీ విద్యార్థి సంఘ నాయకులు

**కూకట్‌పల్లి, అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** పాలమూరు యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ప్రొపెసర్ జీ.ఎన్. శ్రీనివాస్ నియమితులైన సందర్భంగా శుక్రవారం జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల నేతలు ఎరవెల్లి జగన్, లకావత్ భానుప్రకాష్ నాయక్ లు జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ లో అయన ఛాంబర్ లో ఆయనను కలిసి శాలువా కప్పి పుష్ప గుచ్చం అందించి సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన యూనివర్సిటీల వీసీల జాబితా లో జేఎన్టీయూ హెచ్ యూనివర్సిటీ ప్రొపెసర్ జీ.ఎన్. శ్రీనివాస్ పాలమూరు యూనివర్సిటీ వీసీ గా నియామకం చేసినందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృత్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఎన్టీయూహెచ్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు ఎరవెల్లి జగన్, లకావత్ భానుప్రకాష్ నాయక్, విద్యార్థులు హేమంత్ రీఛార్డ్, సన్నీ ఇమ్మానుయేలు, తిరుపతి, లోకేశ్వర్, సాత్విక్, అబిలాష్, అక్షిత్ తదితరులు పాల్గొన్నారు.



# మధుయాష్కీగౌడ్ చిత్రపటాన్ని ఆవిష్కరించిన అభిమాని




**వనస్థలీపురం అక్టోబర్ 18, (నవభూమి ప్రతినిధి) :** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ , మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీగౌడ్ పట్ల కాంగ్రెస్ నేత గండి జగన్ యాదవ్ తన అభిమానాన్ని చాటుకున్నారు మధుయాష్కీ గౌడ్ చిత్రంతో కూడిన కటౌట్ ను తయారు చేయించిన జగన్ యాదవ్ శుక్రవారం ఆయన చేత ఆవిష్కరింపజేశారు తన కటౌట్స్ ను చూసిన మధుయాష్కీ ఆనందం వ్యక్తం చేశారు తన పట్ల అభిమానం చాటిన జగన్ యాదవ్ ను అభినందించారు.

# పిడుగుపాటుకు 44 జీవాలు మృతి

**నేరేడుచర్ల-నవభూమి:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో శుక్రవారం పిడుగుపాటుకు వేర్వేరుచోట్ల 44జీవాలు మృతి చెం దాయి. అందులో 39 గొర్రెలు, నాలుగు మేకలతో పాటు ఒక గేదె కూడా ఉంది. సూర్యాపేట జిల్లా నేరేడుచర్ల మండలం బోడల్‌దిన్న గ్రామంలో మల్లెపూల లింగయ్య, యలకాని ఆంజనేయులుకు చెందిన 300గొర్రెలను బోడల్‌దిన్న శ్మశానవాటిక వద్ద మేపుతున్నారు. మధ్యాహ్నం సమయంలో వర్షం పడుతుండడంతో కొన్ని గొర్రెలు శ్మశానవాటికలోని షెడ్‌లోకి, మరికొన్ని చెట్ల కిందకు వెళ్లాయి. ఇంతలోనే మెరుపులు ఉరుములతో ఒక్కసారిగా పిడుగు పడటంతో చెట్ల కింద ఉన్న 39 గొర్రెలు మృతి చెందాయి. వీటివిలువ సుమారు రూ.6లక్షల వరకు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధితులు కోరారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా మాడ్గులపల్లి మండలం అభంగాపురం గ్రామంలో బోయ మల్లయ్యలకు చెందిన మేకలు మేత కోసం గ్రామశివారులోకి వెళ్లాయి. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం రావడంతో పిడుగుపడి నాలుగు మేకలు మృతి చెందాయి. మేకల విలువ రూ.50 వేల వరకు ఉంటుందని బాధితుడు తెలిపారు. మేకలపై ఆధారపడి జీవిస్తున్న తనను ప్రభుత్వం తగిన పరిహారం అందించి ఆదుకోవాలని బాధితుడు మల్లయ్య ప్రభుత్వాన్ని కోరాడు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం సోమ్లాతండాలో గ్రామానికి చెందిన పుసింగ్ బీచానాయక్ పాడి గేదె పిడుగుపాటుకు గురై మృతి చెందింది. గేదె ధర సుమారు రూ.50 వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధితుడు కోరారు.



# సైన్స్‌లో ఇప్పటికీ వెనకబడే ఉన్నాం

## త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి

**హైదరాబాద్-నవభూమి:** ప్రపంచంలోని పలు చిన్నదేశాలు విభిన్న అంశాల్లో ఆధిపత్యం ప్రదర్శిస్తున్నాయని, 140 కోట్లకుపైగా జనాభా కలిగిన భారత్ ఈ విషయంలో ఇంకా వెనకబడి ఉందని త్రిపుర గవర్నర్ ఇంద్రాసేనారెడ్డి అన్నారు.

రక్షణ శాఖ మంత్రి, మాజీ శాస్త్రీయ సలహాదారు, డీఆర్‌డీవో మాజీ డైరెక్టర్ జనరల్, బెంగళూరులోని ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ సైన్స్ మాజీ డైరెక్టర్, ఓయూ మొదటి తెలుగు ఉపకులపతి డాక్టర్ సూరి భగవంతం 115వ జయంతి గురువారం ఓయూలోని దూరవిద్యాకేంద్రం ఆడిటోరియంలో జరిగింది. ఈ సందర్భంగా ఇంద్రాసేనారెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఏఎన్‌ఆర్‌ఎఫ్ 2023లో శాస్త్ర, పరిశోధనలకు రూ.50 వేల కోట్లు కేటాయించిందని.. సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రక్షణ రంగంలో అభివృద్ధి చెందిన దేశాలకు దీటుగా మన దేశం స్వయం సమృద్ధి సాధించడం వెనక డీఆర్‌డీవో డీజీగా డాక్టర్ సూరి భగవంతం వేసిన పునాదే కారణమని డీఆర్‌డీవో మాజీ ఛైర్మన్ డాక్టర్ సతీష్‌రెడ్డి కొనియాడారు. అన్ని ప్రాంతాల్లో భౌగోళిక ప్రాంతాలనుబట్టి 25 వరకు ప్రయోగశాలలు ఏర్పాటు ఆయన హయాంలోనే జరిగిందన్నారు.

ఐదుగురికి ఎక్సలెన్స్ అవార్డుల ప్రదానం.. ఈ సందర్భంగా డాక్టర్ సూరి భగవంతం ఎక్సలెన్స్ అవార్డులను ఐఐటీ హైదరాబాద్ డైరెక్టర్ బి.ఎస్.మూర్తి, ఇస్రో-ఎన్‌ఆర్‌ఎస్‌సీ డైరెక్టర్ డాక్టర్ ప్రకాశ్‌చౌహన్, ఇంటిలిజెంట్ డిజైన్ ఏఐ సీఈవో, సీటీవో రవి నిమ్మగడ్డకు ప్రదానం చేశారు. డీఆర్‌డీవో మిసైల్స్ అండ్ స్ట్రాటజిక్ సిస్టమ్స్ డీజీ యు.రాజబాబు స్థానంలో డీఆర్‌డీఎల్ డైరెక్టర్ జి.ఎ.ఎస్.మూర్తికి, రివి గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఛైర్మన్ మొచ్చెర్ల శషిభూషణ్ స్థానంలో శరత్‌కు అవార్డులను బహూకరించారు. ఓయూ రిజిస్ట్రార్ లక్ష్మీనారాయణ, డీఆర్‌డీవో మాజీ డీజీ వి.భుజంగరావు, డాక్టర్ సూరి భగవంతం ఫౌండేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ ఎస్.బి.రామ్ మాట్లాడారు.




# చిల్లర చిక్కులకు చెల్లు.. 2నెలల్లో బస్సుల్లో పూర్తిస్థాయి డిజిటల్ చెల్లింపులు

## ప్రత్యేక యాప్ రూపకల్పనపై ఆర్టీసీ దృష్టి

**హైదరాబాద్-నవభూమి:** ఆర్టీసీ ప్రయాణికులకు చిల్లర కష్టాలు తీరనున్నాయి. బస్సుల్లో కండక్టర్, ప్రయాణికులకు మధ్య చిల్లర గొడవలు నిత్యకృత్యమయ్యాయి.

ఈ సమస్యను తీర్చేందుకు పూర్తిస్థాయి డిజిటల్ చెల్లింపుల ప్రక్రియకు సంస్థ సమాయత్తమైంది. ఇందుకు సంబంధించి బండ్లగూడ, దిల్‌సుఖ్‌నగర్ డిపోల్లోని 140 బస్సుల్లో ప్రయోగాత్మకంగా చేపట్టిన డిజిటల్ చెల్లింపుల ప్రక్రియకు విశేష స్పందన రావడంతో రెండు నెలల్లో గ్రేటర్‌లోని అన్ని డిపోల్లో అందుబాటులోకి తెచ్చేందుకు ఆర్టీసీ సన్నాహాలు చేస్తోంది. అవసరమైన 4,500 ఇంటలిజెంట్ టికెటింగ్ యంత్రాలను(ఐటిమ్స్)ను సమకూర్చుకుంటోంది. ఇంటర్నెట్ ఆధారంగా ఇవి పనిచేయనున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా 10,000 ఐటిమ్స్ యంత్రాలు అవసరమవుతుండగా సగం మేర గ్రేటర్‌లోనే వినియోగించనున్నారు. తద్వారా క్యూఆర్ కోడ్ స్కానింగ్, కార్డు స్వైపింగ్‌తో ప్రయాణికులు టికెట్ కొనే వెసులుబాటు కలుగనుంది.

**పెద్దనోట్లతో పరేషాన్**

గ్రేటర్‌లో మెజార్టీ ప్రయాణికులు డిజిటల్ చెల్లింపులకు అలవాటుపడ్డారు. బస్సుల్లో టికెట్ కొనుగోలుకు రూ.100, రూ.200 నోట్లు ఇస్తుండటంతో కండక్టర్లకు ఇబ్బందికర పరిస్థితి ఎదురవుతోంది. రూ.10 నాణేలను తీసుకోవడంలోనూ కండక్టర్లు, ప్రయాణికుల మధ్య వాగ్వాదం జరుగుతోంది. ఈ నాణేన్ని తీసుకోవాలని ఆర్బీఐ కోరుతున్నా, స్వయంగా ఆర్టీసీ ఎండీ సజ్జనార్ ఆదేశించినా కొన్ని బస్సుల్లో తీసుకోవడం లేదంటూ ప్రయాణికులు ఫిర్యాదులు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సాంకేతికతను అందిపుచ్చుకోవాల్సిన అవసరం ఏర్పడింది. యూపీఐ, క్రెడిట్, డెబిట్ కార్డు ద్వారా చెల్లింపులు ప్రారంభమైతే చిల్లర కష్టాలు తీరిపోనున్నాయి.

**విద్యార్థుల బస్‌పాస్‌కు యాప్..**

గ్రేటర్ పరిధిలో 5లక్షల మందికి పైగా విద్యార్థులు వేర్వేరు కళాశాలల్లో చదువుతున్నారు. వీరంతా బస్‌పాస్ రెన్యూవల్ కోసం ప్రతినెలా వరుసలో ఉండాల్సిన సమస్య తీరనుంది. ఇందుకు ఆర్టీసీ ప్రత్యేక యాప్ ప్రవేశపెట్టే యోచనలో ఉంది. యాప్‌తో బస్ పాస్‌లు పొందే వెసులుబాటు కలగనుంది. తద్వారా పాస్‌ను కండక్టర్‌కు మొబైల్‌లోనే చూపించి ప్రయాణించొచ్చు.

